

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 121 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 01-05-2026 | పేజీలు :12 | వెల :03/-


ఆర్సీబీపై గుజరాత్ ప్రతీకార విజయం



## రేపు పింఛన్ల పంపిణీ



- ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మే ఒకటో తేదీన పింఛన్ సొమ్మును ప్రభుత్వం అందజేయనుంది.
- ప్రతినెలా ఒకటో తేదీనే వృద్ధులు, దివ్యాంగులు, వితంతు వులు, ఇతర కేటగిరీల కింద పింఛన్ పొందుతున్న వారికి సొమ్మును ఇంటి వద్దనే ఇస్తున్న విషయం విదితమే.
- ఏప్రిల్‌కు సంబంధించి అవసరమైన నిధులను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది.

ప్రకాశం జిల్లాలో మొత్తం 2,18,620 మంది సామాజిక పింఛన్లు పొందుతున్న వారు ఉండగా వీరికి పంపిణీ చేసేందుకు రూ.95.22 కోట్లు విడుదల చేసింది. మార్కాపురం జిల్లాలో 1,41,290 మంది లబ్ధిదారులకు రూ.63.59 కోట్లను ఇచ్చింది. ఈ సొమ్మును గురువారం సచివాలయ సిబ్బంది బ్యాంకుల నుంచి డ్రా చేసి శుక్రవారం పంపిణీ చేయనున్నారు. ఉదయం 6.30 నుంచే ప్రారంభించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. స్వగ్రామానికి వచ్చి సొమ్మును తీసుకోవాలని కోరుతూ సచివాలయ సమాచారం ఇస్తున్నారు.




## కార్పొరేషన్ ఖాళీ

- ఒంగోలు నగరపాలక సంస్థ అంతా ఖాళీ అయింది. మార్చి వరకు పాలకవర్గ సభ్యులు, పూర్తిస్థాయి అధికారులతో కళకళలాడిన కార్పొరేషన్ కార్యాలయం
- ఇప్పుడు ఇన్‌చార్జుల పాలనలో నడుస్తోంది. గత నెలలో పాలకవర్గ పదవీకాలం ముగిసింది.
- తాజాగా కీలక అధికారులు పలు కారణాలతో సెలవుపై వెళ్లడంతో పౌరసేవలు అంతంత మాత్రంగా మారాయి.
- మరోవైపు నగరంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది.
- కమిషనర్ కె.వెంకటేశ్వరరావు నెలరోజులపాటుసెలవుపై వెళ్లడంతో ఇన్‌చార్జిగా అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి కొనసాగుతున్నారు.
- పనిచేసేవారు లేరు.. పర్యవేక్షించేవారు కరువు.

## టెన్త్‌లో 89.51% పాస్

- పరీక్షలకు 28,929 మంది హాజరు 25,894 మంది ఉత్తీర్ణత
- బాలురు 13,418 మంది, బాలికలు 12,476 మంది
- 22,977 మందికి ప్రథమ శ్రేణి, 2,141 మందికి ద్వితీయ శ్రేణి, 776 మందికి తృతీయశ్రేణి.
- పదో తరగతి పరీక్షల్లో జిల్లా 89.51 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో ఏడో స్థానంలో నిలిచింది.
- మొత్తం 28,929 మంది పరీక్షలకు హాజరుకాగా 25,894 మంది (89.51 శాతం) ఉత్తీర్ణులయ్యారు.
- బాలురు 15,258 మందికిగాను 13,418 మంది (87.94 శాతం), బాలికలు 13,671 మందికిగాను 12,476 మంది (91.26 శాతం) ఉత్తీర్ణత సాధించారు.
- బాలురు కంటే బాలికలు 3.32 శాతం ఎక్కువగా పాసయ్యారు.
- గత ఏడాది 89.14 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిన జిల్లా, 2025-26 విద్యా సంవత్సరంలో 0.37 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించినా ఏడో స్థానానికి దిగజారింది.



విశాఖపట్నం, ఏప్రిల్ 30: పార్వతీపురం మన్యం ప్రథమ స్థానంలో ఉండగా, విజయనగరం మూడు, శ్రీకాకుళం ఐదు, అనకాపల్లి ఆరో స్థానంలో, విశాఖ ఏడో స్థానంలో నిలిచింది. మొత్తం విద్యార్థుల్లో 22,977 మంది ప్రథమ శ్రేణి, 2,141 మంది ద్వితీయ శ్రేణి, 776 మంది తృతీయ శ్రేణి సాధించారు. 597 కంటే ఎక్కువ మార్కులు..జిల్లాలో ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో పది మందికి 597, అంతకంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఎన్ఏడీ కొత్తరోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన కొత్తపల్లి జ్ఞానేశ్వరి 599 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. కొమ్మాది శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన ఈడుబిల్లి తుషిత 598, మరో ఎనిమిది మంది 597 మార్కులు తెచ్చుకున్నారు. జడ్పీ విద్యార్థులకు 590 మార్కులు.జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు 590, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించారు.

## టీమ్ ఏపీ కృషితోనే
## బిజినెస్ రిఫార్మర్ అవార్డు



- టీమ్ ఏపీ కృషితోనే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులే రియల్ విన్నర్స్ అని పేర్కొన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- రాష్ట్ర అభివృద్ధి వ్యూహాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. విభజన నుంచి అభివృద్ధి వరకు ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగాయి.

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు సీఎంకు వచ్చిన సందర్భంగా ఈరోజు (గురువారం) మంత్రులు, సీఎస్, డీజీపీ, సెక్రటరీలు, హెచ్వోడీలకు ఆత్మీయ విందు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ శాఖల్లో చక్కటి పనితీరు కనబరచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులనూ విందుకు సీఎం ఆహ్వానించారు. 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' అనే పేరుతో సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. డిన్నర్ కంటే ముందు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే చప్పట్లతో సీఎం చంద్రబాబుకు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. సమన్వయ కర్తగా మంత్రి పయ్యావుల కేశవ్ వ్యవహరించారు. ఈ విందుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విభజన, వైసీపీ హయాంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.




## ఆరోగ్య రంగానికి నూతన దిశ

- జాతీయ సదస్సు ప్రారంభం
- ఆరోగ్య భవిష్యత్తుకు ఉత్తమ విధానాలపై చర్చ
- నివారణ వైద్య సేవలకు ప్రాధాన్యం
- చివరి దశ వరకు ఆరోగ్య సేవల విస్తరణ లక్ష్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పీ. నడ్డా ఆరోగ్య రంగంలో నూతన మార్గదర్శకాలకు దారి తీసే జాతీయ సదస్సును ప్రారంభించారు. దేశ ఆరోగ్య భవిష్యత్తును మలిచే ఉత్తమ విధానాలు, ఆవిష్కరణలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివారణ వైద్య సేవలను బలోపేతం చేయడంలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయిలోనే వ్యాధులను గుర్తించడం ద్వారా మరణాలు, వ్యాధి భారాన్ని తగ్గించగలిగామని తెలిపారు.

## ఏపీలో స్థానిక ఎన్నికలపై
## హైకోర్టులో కీలక పరిణామం



- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జరిగిన విచారణలో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ప్రభుత్వం తరపున కోర్టుకు పలు ముఖ్యమైన అంశాలను నివేదించారు.
- రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.

## విజయం టీఎంసీదే -మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 కంటే ఎక్కువ సీట్లను టీఎంసీ గెలుస్తుందని స్పష్టం చేశారు. 'మా-మాటి-మానుష్' స్ఫూర్తితో టీఎంసీ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పశ్చిమ బెంగాల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మమతా బెనర్జీ ఓ వీడియో సందేశం పోస్టు చేశారు.ఎన్నికల ఫలితం ఇప్పటికే తమ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు మమతా బెనర్జీ.



# నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో సమ్మర్ కోచింగ్ క్యాంప్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 (పల్లె వెలుగు ):**



నంద్యాలలోని నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో వేసవి సెలవుల సందర్భంగా పిల్లల కోసం ప్రత్యేకమైన సమ్మర్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతోందని జిల్లా బ్యాడ్మింటన్ సంఘం నాయకులు వంశీదర్ కోచ్ నాగార్జున రెడ్డి తెలిపారు.మే 1, 2026 నుండి మే 30, 2026 వరకు జరుగును.ఈ కోచింగ్ శిబిరం ఉమ్మడి కర్నూలు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో, నంది సంస్థల సహకారంతో నిర్వహించబడుతోందని జిల్లా బ్యాడ్మింటన్ సంఘం నాయకులు వంశీదర్ తెలిపారు.ఈ శిబిరంలో ఇప్పటికే అనేకమంది పిల్లలు పాల్గొని, నైపుణ్యం కలిగిన కోచింగ్ సిబ్బంది చేత శిక్షణ పొందుతున్నారు.గత 24 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌ను ఈ సంవత్సరం కూడా నంద్యాల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.త్వరపడండి! పరిమిత అడ్మిషన్లు మాత్రమే ఉన్నాయి.సంప్రదించవలసిన వివరాలు: కోచ్ నాగార్జున రెడ్డి 8985809434.

# వార్త రాస్తే చంపేస్తారా -రిపోర్టర్ హత్యను ఖండించిన ఏపీడబ్ల్యూజేఎఫ్



**పాణ్యం ఏప్రిల్ 30 పల్లె వెలుగు :**

చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురికావడంపై ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఏకే శీను, ఇప్పా సుధాకర్,రమేష్, శ్రీనివాసులు,అప్సర్,రవి,సుబ్బరాయుడు,నబీ హుస్సేన్ ప్రజా సంఘాల నాయకులు వెంకటాద్రి, ప్రతాప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన చెందారు.ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ సమాజంలో కుళ్లును వెలికితీస్తున్న జర్నలిస్టులపై దాడులు పెరుగుతూనే ఉన్నాయి. నేర చరితులను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్న దానికి నిదర్శనమే ఈ హత్యలు. ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాలు ఖండిస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం వల్లనే దారుణాలు పెరిగిపోతున్నాయని సామాన్యులు సైతం విమర్శలు ఎక్కుపెట్టడం వైఫల్యాలకు ఊతమిస్తోంది.జగన్మోహన్ రెడ్డి హత్యకు పాల్పడిన నిందితులను మరియు దీని వెనుక ఉన్న సూత్రధారులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని గురువారం తహసిల్దార్ శివశంకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి అని అన్నారు.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి అని కోరారు.

# పది ఫలితాలను ప్రకటించిన విద్యాశాఖ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30:**

పదవ తరగతికి సంబంధించిన పరీక్షా ఫలితాలను బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారులు గురువారం ప్రకటించారు. బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. 89 మంది పరీక్షలు రాస్తే 80శాతం ఉత్తీర్ణత కాగా 89.9 ఉత్తీర్ణత సాధించింది. రెండవ స్థానంలో ఈర్ణ పాడు ఉన్నత పాఠశాల నిలిచింది. 46 మంది పరీక్షలు రాస్తే 37 మంది ఉత్తీర్ణత కాగా 80.4 ఉత్తీర్ణత లభించింది. బండి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో 84 మంది పరీక్షలు రాస్తే 52 మంది ఉత్తీర్ణత కాగా 61.9 ఉత్తీర్ణత లభించింది. కస్తూరిబా పాఠశాలలో 37 మందికి గాను 23 మంది పాసవగా 62.2% లభించింది. లింగాపురంలో 21 మంది విద్యార్థులకు గాను 16 మంది పాసవగా 76.2% లభించింది. సింగవరం పాఠశాలలో 15 మందికి గాను 11 మంది పాసవగా 73.3 ఉత్తీర్ణత లభించింది. సంత జుటూరు ఉన్నత పాఠశాలలో 37 మందికి గాను 28 మంది విద్యార్థిని విద్యార్థులు పాసవ్వగా 75.7% లభించింది. ఎర్రగుంట్లలో పడిపోయిన ఉత్తీర్ణత శాతం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతికి సంబంధించిన ఫలితాలు దారుణంగా పడిపోయాయి. పాఠశాలలో 22 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాస్తే పదిమంది మాత్రమే పాసయ్యారు. ఇక్కడ కేవలం 45.5 ఉత్తీర్ణత శాతం లభించింది. ఈ పాఠశాలలో అతి తక్కువగా ఫలితాలు రావడంతో ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి సంబంధిత అధికారులను సంజాయిషీ కోరే అవకాశముంది.

# వేసవి సెలవుల్లోనే 'మన బడిమన భవిష్యత్తు' పనులు పూర్తి చేయాలి






**868 పాఠశాలల్లో పెండింగ్ పనులపై కలెక్టర్ కఠిన ఆదేశాలు.**

**రూ. 12.34 కోట్ల నిధులతో మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం.**

**టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ పనులకు ప్రాధాన్యం.**

**విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యం.**

**మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమంలో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో అమలవుతున్న మన బడి – మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వందేమాతరం సమావేశ మందిరంలో మన బడి – మన భవిష్యత్తు పెండింగ్ పనులపై సంబంధిత ఎంఈఓ లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మన బడి – మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరై ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఈఓలు మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో సుమారు 868 పాఠశాలల్లో వివిధ మౌలిక వసతుల పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనుల పూర్తి కోసం దాదాపు రూ. 12.34 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సదుపాయం, విద్యుద్దీకరణ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం కింద అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ మరియు ఎలిమెంటరీ పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను సర్వ శిక్షా అభియాన్ పథకం కింద అమలు చేస్తున్నామని వివరించారు. పాఠశాలల అభివృద్ధి ద్వారా విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా, విద్యార్థులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

# కళారాధన వేసవి శిక్షణ శిబిరం కోచ్ లతో సమీక్షా సమావేశం

**సమీక్ష నిర్వహించిన కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ. మే 1వ తేదీ నుండి కేఎన్ఎం మున్సిపల్ పాఠశాలలో కళారాధన లలిత కళల ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, నంద్యాల మహిళా వైద్యుల విభాగం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం 25 వ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన -2026" పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ గురువారం స్థానిక కళారాధన కార్యాలయంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రావు ,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పూర్తి ఉచితంగా శిక్షణ ఇస్తున్నప్పటికీ, కోచ్ లు సమయపాలన పాటిస్తూ, నిబద్ధతతో పిల్లలకు లలిత కళలలో ఆసక్తి పెంచే విధంగా శిక్షణ శిబిరం కొనసాగాలని ఆకాంక్షించారు. కోచ్ లకు కళారాధన తరుపున గౌరవ పారితోషకం ప్రతి సంవత్సరం లాగానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం కోచ్ లకు అల్పాహారం నెలరోజుల పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్య సంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 32 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. జూన్ రెండవ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు నంద్యాల ఐఎంఏ, నంద్యాల మహిళా వైద్య విభాగం, నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు విద్యార్థుల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. సమీక్షా సమావేశంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి,రంగనాథ్, కోఆర్డినేటర్లు మజీద్ మున్నా, మధు,వెంకటేశ్వర్లు కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ పాల్గొని శిబిరం విజయవంతానికి పలు సూచనలు చేశారు. శిక్షణ శిబిరంలో శిక్షణ పొందదలిచిన విద్యార్థులు మే 1వ తేదీ ఉదయం ఏడు గంటలకు నేరుగా శిబిరం నిర్వహించే స్థలానికి రావాలని కోరారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8142962974,7989627760,6300715927

# ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నరసింహ క్షేత్రాలతోపాటు నరసాపురం గ్రామంలో గురువారం నరసింహస్వామి జయంతి వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీ గుట్ట కొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులు విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామ కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా, సమీపంలోని శ్రీ దొర్వి చెంచు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, నరసాపురం లోని



నరసింహస్వామి ఆలయంలో నరసింహ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అటవీ ప్రాంతం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పట్టుపట్టారు –పది ఫలితాల్లో మెరిశారు






**మండల టాపర్ గా శాంతినికేతన్ విద్యార్థి**

**మహానంది, పల్లె వెలుగు**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు సత్తా చాటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా చదివి, అనుకున్నట్లుగానే పది ఫలితాల్లో మెరిశారు. పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు, కన్న తల్లిదండ్రులు వారి విజయాన్ని చూసి మురిసిపోయేలా ఫలితాలు రాణించారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మహానంది మండలంలో మొత్తం 447 మంది విద్యార్థులు పది పరీక్షలు వ్రాయగా 336 మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య గురువారం పేర్కొన్నారు. గాజులపల్లె గ్రామంలోని శాంతినికేతన్ పాఠశాల విద్యార్థి పదో తరగతి ఫలితాల్లో భావనాసి వెంకటరమణ 594 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్. సంజన 576, క్రీస్తు జ్యోతి పాఠశాలలో షేక్ సమీరా 542, తిమ్మాపురంలోని మోడల్ స్కూల్ చాకలి లిఖిత 527, శివరామకృష్ణ పాఠశాలలో బి.హరిక 484 మార్కులు సాధించారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

# ఫలితాలలో దూసుకొని పోతున్న ఆదర్శ పాఠశాల




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30 :**

బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధించడంలో ముందంజలో ఉంది. ఇటీవల వెలువడిన ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచారు. రాష్ట్రంలోని 163 ఆదర్శ పాఠశాలలో బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న మదులోహిత రాష్ట్రంలోనే టాపరుగా 588 మార్కులను సాధించి ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధుల చేత ప్రశంసలు అందుకుంది. గురువారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలోను ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది. దాసరి త్రివేణి అనే విద్యార్థిని 583 మార్కులు సాధించి ఆదర్శ పాఠశాలకు పేరు ప్రతిష్టలను సంపాదించింది. ఇదే పాఠశాలలో షేక్ ఖలీమ్ అనే విద్యార్థి 563 మార్కులతోను, రాధా అనే విద్యార్థిని 562 మార్కులను సాధించింది. 21 విద్యార్థిని విద్యార్థులు 500కు పైగా మార్పులు సాధించగా, 29 మంది విద్యార్థిని విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. మొత్తం 89 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో 80 మంది పాసవ్వగా 90 శాతం సాధించి ఆదర్శ పాఠశాల మండలంలోని ప్రథమంగా నిలిచింది. ఈర్నపాడు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సమీర్ అనే విద్యార్థి 582 మార్కులు సాధించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి ఉపాధ్యాయ సిబ్బంది సమీర్ ను అభినందించారు.

# వైభవంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

## ప్రారంభించిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి





**పల్లె వెలుగు -ప్యాపిలి**

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్యాపిలి పట్టణంలోని గర్ల్స్ స్కూల్ మైదానంలో కీ.శే. పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జన్మదినోత్సవ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా కీ.శే. ధీరజ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి టాస్ వేసి, బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పోతిరెడ్డి రజనీకాంత్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, సీనియర్ నాయకులు బోరెడ్డి కృష్ణారెడ్డి, మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రాము, బోరా మల్లి, ప్రభాకర్ రెడ్డి, మహిధర్ రెడ్డి, నిజాముద్దీన్, విగ్నేశ్వర్ రెడ్డి, సాగర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కొండయ్య, కొలిమి బషీర్, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హంతకుడిని శిక్షించాలంటూ జర్నలిస్టుల నిరసన



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30:**

చిత్తూరు జిల్లా వీకోట మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి, హత్యను నిరసిస్తూ బండి ఆత్మకూరు మండలం వర్కింగ్ జర్నలిస్టులు గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను గురించి జగన్మోహన్ రెడ్డి వెలికి తీసిన కారణంగా ఆయనను అతి కిరాతకంగా చంపడం దారుణమని పేర్కొన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తే చంపివేస్తారా? అంటూ జర్నలిస్టులు ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని దారుణంగా హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అనంతరం మండల జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి కొండయ్య, ప్రజాశక్తి రంగస్వామి, ఏపీ టుడే ఆంజనేయులు, ఆంధ్రప్రభ షౌకత్ అలీ, సాక్షి గిరి, తోపాటు రామరాజు, శ్రీనివాసులు వెంకటసుబ్బయ్య తదితరులు మండల మేజిస్ట్రేట్, తాసిల్దార్ అయిన పద్మావతమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు.

# బీసీ గురుకుల అల్లాదుర్గ్ ఐనోల్ పదిలో వందశాతం ఉత్తీర్ణత

**అభినందనలు తెలిపిన ఆర్సీఓ రాజేశం ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి**

**పఠాన్ చెరు, సంగారెడ్డి, ఏప్రిల్ 30,**




పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, విద్యార్థులు మరోసారి పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని అల్లాదుర్గ్, ఐనోల్ గురుకుల ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి తెలిపారు. 2025-2026 వార్షిక ఫలితాలలో అల్లాదుర్గ్, ఐనోల్, పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాదించారు.అల్లాదుర్గ్ పాఠశాల నుండి మొదటి ర్యాంకు విద్యార్థి డి.చరణ్ 567, ఐనోల్ పాఠశాల నుండి విద్యార్థి ఎమ్. మనికృష్ణ, 567, రెండవ ర్యాంకు వై. జయ వరుణ్ రెడ్డి, 555 మూడవ ర్యాంకు విద్యార్థి ఆర్. మనోజ్ 551 విద్యార్థులు భాను ప్రసాద్, 548 వై. జయ కిరణ్ రెడ్డి, 548 మార్కులు సాదించారు అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి మాట్లాడుతూ.. పలువురు అత్యధిక మార్కులతో తమ ప్రతిభను చాటారని ఏడాదంతా శ్రమించి ప్రణాళికతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరారని అన్నారు. విద్యార్థుల వారి తల్లిదండ్రులు,అధ్యాపక బృందం, పాఠశాలలో ప్రతి సిబ్బంది. అందరి కృషి ఫలితంగానే తమ పాఠశాల విద్యార్థులు వందకు వందశాతం సాధించారన్నారు. ప్రభుత్వం ఏ లక్ష్యంతోనైతె గురుకుల లు స్థాపించారో ఆ లక్ష్యాన్ని విద్యార్థులు చేదించడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందన్ని , విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 10,ఫలితాల్లో జిల్లాలోనే రెండవ స్థానంలో దొర్నిపాడు మండల విద్యార్థులు

**వందశాతం ఫలితాలు సాధించిన కేజీబీవీ బాలికలు**

**దొర్నిపాడు ఏప్రిల్ 30 పల్లె వెలుగు న్యూస్**

పదవ తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు సత్తా చాటి జిల్లాలో రెండో స్థానంలో నిలిచారు, మండలంలో మొత్తం 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 183 మంది ఉత్తీర్ణత సాధించారు మండల టాపర్లుగా పసుపుల వెంకట జ్యోతి 577, చిటికెల 575 అఖిల ప్రకాష్ 573, కస్తూర్బా పాఠశాలకు చెందిన చామంతి 572 జ్యోత్స్న 5 65,శ్రావణి 5 63 మార్కులు సాధించి సత్తా చాటారు వీరిని పాఠశాలలఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో 92.97 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటుకున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



**రుద్రవరం. పల్లె వెలుగు :**

10 వ తరగతి పరీక్షఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 92.97 శాతం ఉత్తీర్ణత తో సత్తా చాటుకున్నారు.రుద్రవరం మండలంలో ఉన్న 10 పాఠశాలల నుండి మొత్తం 427 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా వారిలో 397 మంది ఉత్తీర్ణత సాధించి 92.97 శాతం ఫలితాలను నమోదు చేశారు. ఇందులో బాలురు 208 మంది, బాలికలు 189 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎల్లవతుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె. నాగబాలాజీ 582 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థిని ఎన్. భార్గవి 580 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎల్లా వత్తుల ఉన్నత పాఠశాల విద్యార్థి కే పవిత్ర 575 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఎపి మోడల్ స్కూల్‌కు చెందిన బి. గౌరి మరియు జడ్పీహెచ్ఎస్ రుద్రవరంకు చెందిన కె. జాస్మిన్ 572 మార్కులతో 4 వ స్థానంలో నిలిచారు. నర్సాపురంలోని సెయింట్ థామస్ మార్తోమా పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఏపీ మోడల్ స్కూల్ (98.89%), ఆలమూరు జడ్పీహెచ్ఎస్ (95.31%), నర్సాపురం జడ్పీహెచ్ఎస్ (94.74%) పాఠశాలలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడంపై విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్రస్థాయి మార్కులతో సత్తా చాటిన విజయానికేతన్ విద్యార్థులు




**పాణ్యం ఏప్రిల్ 30 పల్లె వెలుగు :**

గురువారం నాడు వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయానికేతన్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పాఠశాలలో 597 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు. అక్షయ సాయి, హేమ వర్షిత, శ్రీ వర్ష, శ్రీ వరుణ్ అలాగే 595 మార్కులతో రామేశ్వర్, శివకృష్ణలు అద్భుతంగా రాణించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ విజయానికేతన్ విద్యార్థులు 590 కి పైగా 9 మంది 550 కి పైగా 86 మంది విద్యార్థులు అలాగే 500 కు పైగా 179 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లాలోనే పాఠశాలను ఫలితాలలో ముందు వరుసలో నిలిపారని అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. గత సంవత్సరం 595 మార్కులు సాధించి ఈ సంవత్సరం 597 మార్కులతో రాష్ట్రస్థాయిలో నిలిచామని క్రమం తప్పకుండా నవోదయ ,సైనిక్ ప్రవేశ పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని ఈ విద్యా సంవత్సరం నుండి విజయానికేతన్ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ మురారి వేణుగోపాల్, హాస్టల్ ఇన్చార్జ్ రాజశేఖర్ రెడ్డి కోఆర్డినేటర్లు బ్రహ్మం, జహీర్ మరియు పదవ తరగతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వాతావరణ కేంద్రం శుభవార్త.. తెలంగాణ, ఏపీలో మూడు రోజుల పాటు వర్షాలు



మండే ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం దక్షిణ కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఉపరితల ద్రోణి విస్తరించి ఉన్నట్టు వెల్లడించింది.మండే ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# 10వ తరగతి ఫలితాల్లో రుద్రవరం ఆదర్శ పాఠశాల విజయభేరి









**99% ఉత్తీర్ణతతో ఘన విజయం : ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు**


**రుద్రవరం. పల్లె వెలుగు :**

ఈ సంవత్సరం నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. 10వ తరగతిలో మొత్తం 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 89 మంది ఉత్తీర్ణత సాధించి 99% పాస్ శాతం నమోదు చేశారు.బండి గౌరీ 572 మార్కులతో మొదటి స్థానం, తనుష్క 565 మార్కులతో ద్వితీయ స్థానం, శృతి 563 మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేశారు.మరి ప్రత్యేకంగా 24 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, పెద్దలు, అధికారులు మరియు గ్రామ ప్రజల ప్రోత్సాహం ఈ విజయానికి మూల కారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యలో మరోసారి తన హవా చాటింది.

# 10,ఫలితాల్లో జిల్లాలోనే రెండవ స్థానంలో దొర్నిపాడు మండల విద్యార్థులు





**వందశాతం ఫలితాలు సాధించిన కేజీబీవీ బాలికలు**

**దొర్నిపాడు ఏప్రిల్ 30 పల్లె వెలుగు న్యూస్**

పదవ తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు సత్తా చాటి జిల్లాలో రెండో స్థానంలో నిలిచారు, మండలంలో మొత్తం 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 183 మంది ఉత్తీర్ణత సాధించారు మండల టాపర్లుగా పసుపుల వెంకట జ్యోతి 577, చిటికెల 575 అఖిల ప్రకాష్ 573, కస్తూర్బా పాఠశాలకు చెందిన చామంతి 572 జ్యోత్స్న 5 65,శ్రావణి 5 63 మార్కులు సాధించి సత్తా చాటారు వీరిని పాఠశాలలఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 30**



హోళగుంద మండలంలోని సులువాయి గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యారిస్వామి, ధిడి నాగప్ప, మండల మైనార్టీ అధ్యక్షుడు మొయిన్, సింధువలం మాలి, సూరన తదితరులు హాజరయ్యారు. వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు, వాల్మీకి మహర్షి బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను పూలహారం, శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వేడుక సులువాయి గ్రామ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది.

# ఎంపీడీవో, కార్యదర్శి పై జిల్లా పంచాయతీ అధికారి ఆగ్రహం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30:**

బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రితో పాటు, సంత జూటూరు కార్యదర్శి వెంకట చౌడయ్య పై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా పర్యవేక్షక అధికారిణి, జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి లలితా బాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బండి ఆత్మకూరు సచివాలయాన్ని సందర్శించిన జిల్లా అధికారి లలితా బాయ్ ప్రత్యేకంగా కార్యదర్శి పనితీరును విచారించేందుకే ప్రత్యేకంగా బండి ఆత్మకూరుకు వచ్చారు. మధ్యాహ్నం వరకు కార్యదర్శి కోసం ఎదురుచూసిన పంచాయతీ అధికారి తర్వాత కార్యదర్శి కే ఫోన్ చేసి మాట్లాడారు. 15 నిమిషాలలో సచివాలయం వద్ద ఉండాలని ఫోన్ లోనే ఆదేశాలు జారీ చేశారు. సంతజూటూరు పంచాయతీ కార్యదర్శి పనితీరుపై ఏకంగా పంచాయతీరాజ్ కమిషనర్ కి ఫిర్యాదులు వెళ్లాయి. కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారి లలితా బాయ్ ఇక్కడికి వచ్చారు. కార్యదర్శి సచివాలయానికి చేరుకోగానే, నీవు వచ్చేంతవరకు నేను వేసి ఉండాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.సంత జుటూరులో నీవు చేస్తున్న పనులు ఏమిటి? నంద్యాలలో ఎందుకు ఉంటున్నావు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సంత జుటూరులో విధులు నిర్వహిస్తున్నప్పుడు అక్కడే ఉండాలి కదా! నంద్యాలలో నిన్ను ఉండమని నేనేమైనా ఆదేశాలు ఇచ్చానా? అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కార్యదర్శి ఏదో చెప్పబోతూ ఉండగానే, నీవు చెప్పే విషయాలు నేను వినాల్సిన పనిలేదు! ముందు నేను చెప్పేది విను అంటూ మరోసారి ఆగ్రహించారు. నీవు విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదు. గ్రామంలో పారిశుద్ధ పనులపై ఫిర్యాదులు వస్తున్నాయి. రాష్ట్రస్థాయి అధికారులకు నీ మీద ఫిర్యాదులు వెళుతున్నాయి. నీ పనితీరు, ప్రవర్తనపై అనేకంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ విషయంలో నీవు మూడు రోజుల్లో గా సంజాయిషీ ఇ చ్చుకోకపోతే నీ మీద శాఖ పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో గాయత్రిని కూడా సచివాలయానికి ర ప్పించుకున్నారు. సంత జూటూరు గ్రామపంచాయతీలో ఓ కార్యదర్శి పనితీరు పట్ల ఫిర్యాదులు వస్తూ ఉంటే ఎంపీడీవో గా మీరేం చేస్తున్నారని అంటూ ఎంపీడీవో పై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యదర్శి ఇరువురు ఏం సంజయాషి రాసి ఇస్తారో రాసి ఇవ్వండి అంటూ అక్కడ ఆదేశించారు. సచివాలయం తనిఖీ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారి లలితా బాయ్ బండి ఆత్మకూర్ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. జన గణనకు సంబంధించి సచివాలయ సిబ్బందితో సెల్ఫ్ ఎన్నుమురేషను చేయించారు. హరిత రాయబార్లు చెత్త సేకరణ విషయంలో సంబంధిత కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్య దర్శిలు, అక్బర్, సిరి, తోపాటు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై దురుసు ప్రవర్తనపై ఎస్పీకి ఫిర్యాదు: బాధితుడు రామదాసు ఆవేదన



**పల్లె వెలుగు -ప్యాపిలి**

పోలీసు స్టేషన్‌కు పిలిపించి తనను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, తన ఆత్మగౌరవానికి భంగం కలిగించిన జలదుర్గం ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఊటకొండ గ్రామానికి చెందిన బాధితుడు రామదాసు జిల్లా ఎస్పీకి ప్యాపిలి పోలీస్ స్టేషన్ కు తనిఖీకి వచ్చిన ఎస్పీకు ఫిర్యాదు చేశారు. ఒక కేసు విషయంలో విచారణ నిమిత్తం జలదుర్గం పోలీసులు రామదాసును స్టేషన్‌కు పిలిపించి ఈ క్రమంలో స్టేషన్‌కు వెళ్లిన తనతో ఎస్సై ఎంతో అమర్యాదగా ప్రవర్తించారని రామదాసు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస విచక్షణ లేకుండా అందరి ముందు తనను దుర్భాషలాడారని, మానసిక వేదనకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ పేరుతో పిలిపించి కించపరిచేలా మాట్లాడటం. అధికార దుర్వినియోగం: సామాన్య పౌరుడని చూడకుండా దౌర్జన్యపూరితంగా వ్యవహరించడం. కారణం లేకుండా దూషించి తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఈ విధంగా ప్రవర్తించడంపై రామదాసు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సామాన్యుల పట్ల పోలీసుల వైఖరి మారాలని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అసభ్యంగా ప్రవర్తించిన సదరు ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా ఎస్పీని కోరారు.

# గజ్జహల్లిలో పదో తరగతి ఫలితాలు అమ్మాయిల ఆధిపత్యం







**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 30**

మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు వెలువడగా విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. మొత్తం ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలో తొలి స్థానం ముల్ల అఫిఫా బీ 488 మార్కులతో సాధించగా, ద్వితీయ స్థానం పి. లక్ష్మి 437 మార్కులతో, తృతీయ స్థానం కే. శకుంతల 432 మార్కులతో పొందారు. టాప్ మూడు స్థానాలు కూడా విద్యార్థినులే దక్కించుకోవడం గమనార్హం. గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు సంబంధించి 37 మంది పరీక్షల్లో హాజరు కాగా అందులో 20 మంది విద్యార్థులు పరీక్షలు రాసి విజయం సాధించారు అందులో భాగంగా ఫలితాల్లో 10 మంది ఫస్ట్ క్లాస్, 6 మంది సెకండ్ క్లాస్, 4 మంది థర్డ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఈ ఫలితాలకు కారణమని ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు విజేత విద్యార్థినులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# చదువులోనే కాదు క్రీడల్లో విజయాలు అందుకున్న అఖిల్

**తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులైన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు**

**పది ఫలితాల్లో స్కూల్ 573 మార్కులతో మూడో స్థానం**

**దొర్నిపాడు ఏప్రిల్ 30 పల్లె వెలుగు న్యూస్**



చాలా మంది విద్యార్థుల చదువుల గూర్చి చాలామంది ఉపాధ్యాయులు మేధావులు వక్తలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని కొనియాడుతుంటారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎద్దుల ఎపఫ్రా అఖిల్ ప్రకాశ్ అనే విద్యార్థి పదవ తరగతి ఫలితాల్లో 573 మార్కులు సాధించాడు. అలాగే షటిల్, తైక్వాండో క్రీడల్లో రెండు జాతీయ స్థాయిలో ఆడి పతకాలు సాధించాడు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయిలో కూడా చాలా పతకాలు కైవసం చేసుకున్నాడు. అమ్మ తహసీల్దార్, నాన్న టీచర్ అఖిల్ తల్లిదండ్రులు ఇద్దరూ ఉన్నత ఉద్యోగాలు చేస్తూనే తమ కొడుకును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిస్తూ ఎంతో ఆదర్శంగా నిలిచారు. అఖిల్ అమ్మ జ్యోతి రత్నకుమారి ఆళ్లగడ్డ తహసీల్దార్గా. తండ్రి దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (పీఎస్) విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలవాల.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ రాజరాజేశ్వరి

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ లో 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూలు యాజమాన్యం ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్కూలు వరుసగా ప్రధమ ద్వితీయ స్నానం స్థానంలో రావడానికి కారణము ముఖ్యంగా అధ్యాపకులకు వారి యొక్క విద్యా బోధన తోపాటు క్రమశిక్షణతో మెలగాలని సూచించిన పద్ధతులను భట్టి విద్యార్థులు అత్యధిక మార్కులు స్కూల్ సాధించడం వలన తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి మార్కులు ఇంకా ఎంతగానో సాధించి మండలంలో స్కూలుకు తల్లిదండ్రులకు యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని స్కూల్ యాజమాన్యం రామేశ్వరరావు ,రాఘవేంద్రరావు ,స్కూల్ బృందం వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




# 194 మంది విద్యార్థులకు 183 మంది ఉత్తీర్ణులై సత్తా చాటారు

**దొర్నిపాడు ఏప్రిల్ 30 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని కొత్తపల్లె దొర్నిపాడు, భాగ్యనగరంజడ్పీ పాఠశాలలతో పాటు కస్తూర్బా పాఠశాల, మండలంలో మొత్తం 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 183 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో జిల్లాలోనే 94.33 శాతం ఉత్తీర్ణతో రెండో స్థానంలో నిలిచింది. కస్తూరిబా గాంధీ విద్యాలయం బాలికలు 37 మంది పరీక్షలు అందరూ పాస్ అయ్యారు. వీరిలో చామంతి 572, జోత్స్న 565, శివశ్రావణి 563 మార్కులు సాధించారు. అలాగే దొర్నిపాడు ఉన్నత పాఠశాలలో 95 మంది విద్యార్థులకు గాను 88 మంది ఫలితం సాధించారు. వీరిలో వెకంట జ్యోతి 577, చిటికల 575. ఎపఫ్రా అఖిల్ ప్రకాష్ 573 టాప్ మార్కులు సాధించారు. డబ్ల్యూ కొత్తపల్లె 18 పరీక్షలకు రాయగా 16 ఉత్తీర్ణ సాధించారు. ప్రణయ్ 520. విజయరాణి 517, సామేల్ 512 మార్కులు తెచ్చుకున్నారు. భాగ్యనగరం ఉన్నత పాఠశాలలో 44 మందికి గాను 42 ఉత్తీర్ణ సాధించారు. సమీర 557, అస్రాఫ్ ఆలీ 549, హరిక 548 మార్కులు సాధించారు. దీంతో ఎంఈఓలు మనోహర్ రెడ్డి,రామచంద్రయ్యలు హెచ్ఎంలు, విద్యార్థులను అభినందించారు.

## హొళగుంద మండలంలో 10వ తరగతి ఫలితాలు టాపర్స్ మెరుపులు

**హొళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 30**



హొళగుంద మండలంలో విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మండల స్థాయిలో టాప్ మార్కులు సాధించి విద్యార్థులు పాఠశాలలకు గౌరవం తీసుకువచ్చారు. హొళగుంద జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ఎస్ ఎం సకల్లయిన్ 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా మొదటి స్థానం దక్కించుకున్నాడు. ఇంగడహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న కె. నాగచైతన్య 580 మార్కులు సాధించి రెండు స్థానంలో నిలిచాడు.హొళగుంద జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న గంగాధర్ 576 మార్కుల సాధించి మూడో స్థానంలో నిలిచి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, తల్లిదండ్రుల సహకారం ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## పిడుగు పాటుకు పాడిగేదె మృతి

**పల్లె వెలుగు -ప్యాపిలి**



మండల పరిధిలోని పెద్దపూదేళ్ల గ్రామంలో గురువారం చోటుచేసుకున్న పిడుగుపాటుకు ఓ పాడిగేదె మృతి చెందింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి పుల్లన్న రైతు పాడి గేదెఖీ వాతావరణం మారి పిడుగులతో కూడిన వర్షం కురిసింది. దురదృష్టవశాత్తు ఒక బర్రెపై పిడుగు పడటంతో అది అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. మిగిలిన రెండు బర్రెలు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాయి. మృతి చెందిన పాడిగేదె విలువ సుమారు 60 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు పుల్లన్న కన్నీటి పర్యంతమయ్యాడు. తన జీవనాధారమైన గేదె మరణించడంతో తీరని లోటు వాటిల్లిందని, అంతటి భారీ మొత్తాన్ని నష్టపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.పిడుగుపాటుకు బర్రె మృతి చెందడంతో సంబంధిత అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు పుల్లన్న వేడుకుంటున్నాడు.

## మండల టాపర్గా నిలిచిన సఖ్లైన్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



**హొళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 30**



హొళగుంద మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.ఫలితాల్లో శాలి సఖ్లైన్ 582 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు. అతని విజయాన్ని పురస్కరించుకుని టిడిపి మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. విద్యార్థికి శాలువా కప్పి, పూలహారం వేసి, స్వీట్లు తినిపిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సఖ్లైన్ ఇంకా ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఇతర విద్యార్థులు కూడా అతన్ని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మొయిన్, మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్, సీనియర్ నాయకులు శాలి మహాబాషా, 40వ బూత్ ఇన్‌చార్జ్ శాలి అమన్, మాజీ సర్పంచ్ హేసన్, యువనాయకులు లతీఫ్, అల్తాఫ్, బసవ గౌడ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం అనగా 37 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలు అందించడం ఎంతో అభినందనీయం

**మీ ముందున్న జీవితంలో కుటుంబంతో సంతోషంగా జీవించాలి..**

**ఎస్ ఐ నాగరాజు కి పదవి విరమణ వీడ్కోలు అందజేసిన నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**




నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు పదవీ విరమణ వీడ్కోలు సమావేశం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిరుపమానమైన సేవలు అందించిన నాగరాజు నేడు పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన నాగరాజు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తన విధి నిర్వహణలో చూపిన అంకితభావంతో హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ స్థాయిల నుండి ఎదుగుతూ, నేడు సబ్-ఇన్ స్పెక్టర్ హోదాలో పదవీ విరమణ పొందడం గర్వకారణమని తెలిపారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో మరియు ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేనివి అని తెలిపారు. ఆయన ప్రతిభకు మరియు కృషికి నిదర్శనంగా తన కెరీర్‌లో అనేక నగదు బహుమతులు మరియు జి.ఎస్.సి లను అందుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది 24/7 బాధ్యతలతో కూడుకున్నదని, అటువంటి క్లిష్టమైన వృత్తిలో ఉంటూ కూడా నాగరాజు విజయవంతంగా సేవలు అందించగలిగారంటే, దానికి వారి భార్య మరియు కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కుటుంబ బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ ఆయనకు అండగా నిలిచిన వారి కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందించారు. నాగరాజు కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విశ్రాంతి జీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడవాలని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు ,నాగరాజు కుటుంబ సభ్యులు మరియు తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనన - మరణ నమోదు వ్యవస్థను క్రమబద్ధీకరించాలి

**ప్రైవేట్ ఆసుపత్రుల డేటా సమయానికి వచ్చేలా దృష్టి సారించండి.**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిశువు పేరు లేకుండా జనన సర్టిఫికేట్ జారీ.**

**ఏడాది తర్వాత ధృవపత్రాలకు ఆర్డీఓ అనుమతి తప్పనిసరి.**

**ప్రభుత్వ ఆసుపత్రి మరణాల నమోదు 7 రోజుల్లో పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో జనన, మరణ నమోదు వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులతో ఐడీసీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు జనన, మరణ వివరాలను సమయానికి మున్సిపాలిటీలు మరియు గ్రామపంచాయతీలకు అందజేసే విధంగా డేటా రిపోర్టింగ్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లి డిశ్చార్జ్ సమయంలో శిశువు పేరు లేకుండానే జనన సర్టిఫికేట్ జారీ చేయాలని, అయితే ఒక సంవత్సరంలోపు శిశువు పేరును ఉచితంగా చేర్చే సదుపాయం కల్పించాలన్నారు. ఒక సంవత్సరం తర్వాత జనన లేదా మరణ ధృవపత్రాల జారీకి తప్పనిసరిగా ఆర్డీఓ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల నుండి ఆన్‌లైన్ ద్వారా మున్సిపాలిటీలకు చేరే సమాచారం ఆలస్యమవుతున్న దృష్ట్యా, దానిని సమయపాలనతో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలో అంత్యక్రియలకు సంబంధించిన సమాధి ధృవపత్రాలను పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంభవించే మరణాలను 7 రోజుల్లోపు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి జనన, మరణ నమోదుకు సంబంధించి సీఆర్ఎస్ ఫారమ్-1, ఫారమ్-2లను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. 30 రోజుల తర్వాత నుండి ఒక సంవత్సరం లోపు నమోదయ్యే జనన, మరణ ధృవపత్రాలను జిల్లా జనన మరణ నమోదు అధికారి (డీఎంహెచ్ఓ) అనుమతితో జారీ చేయవచ్చని, ఇందుకు ఎంఆర్ఓ ప్రక్రియ అవసరం లేదన్నారు. అవసరమైన సీఆర్ఎస్ ఫారమ్‌లు డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, వాటిని సేకరించుకోవాలని కలెక్టర్ వివరించారు. అలాగే ఆసుపత్రికి తీసుకువచ్చే ముందు మరణించిన కేసుల్లో, అంత్యక్రియలు జరిగే ప్రదేశంలోనే మరణ ధృవపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ, డా. వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలక ప్రతిపక్షా రాజకీయ నాయకులకు పదవులంటే మోజు

**ప్రజ సమస్యలంటే ప్రజా ప్రతినిధులకు చేదు?**

**రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదు జిల్లా సాధన జేపీసీ హెచ్చరిక**

**ఆదోని (పల్లె వెలుగు ) :**



భావితరాల భవిష్యత్తు కోసం పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన166వ రిలే నిరాహార దీక్షలో వైపి నాగరాజు, సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, రామకృష్ణ, బసాపురం మల్లయ్య, కూర్చోవడం జరిగింది ఐలే నిరాహార దీక్షను ఉద్దేశించి జిల్లా సాధన జేఏసీ నాయకులు వైపి నాగరాజు, సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆదోని జిల్లా కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకోలు బందులు ఉవ్వెత్తున ఎగిసి పడేటప్పుడు పాలక ప్రతిపక్ష నాయకులు వారి ఫోటోలు కోసం గుంపుగా ఉన్న ప్రజల మధ్యలోకి వచ్చి ఫోటోలకు పోజులు ఇచ్చి పదవులు పొంధ్యరు పదవులు వచ్చాక ఆదోని జిల్లా ఉసే మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటుగా భావిస్తున్నాం టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఇప్పుడు మీరు జిల్లా బాధ్యులుగా ఉన్నారు కదా మరి ఆదోని జిల్లా గురించి ఎందుకు మాట్లాడటంలేదు మీకు పదవి వస్తే చాలా, ప్రజలు బాగుపడే ఇష్టం లేదా స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాం ఇకపోతే టీజీ కుటుంబం ఆదోని పశ్చిమ ప్రాంతంలో పుట్టిన కుటుంబమే కదా మరి ఆదోని జిల్లా గురించి ఎందుకు మాట్లాడటంలేదు తరతరాలుగా టీజీ కుటుంబం ఆధోని ప్రాంతా అభివృద్ధికి అడ్డుపడుతున్నారనేది నిజమే అని భావిస్తున్నాం నిజం కాకపోతే తండ్రి టీజీ వెంకటేష్ బిజెపి సభ్యులుగాను మరియు కొడుకు టీజీ భరత్ మంత్రిగాను కొనసాగుతున్నారు కదా ఆదోని జిల్లా కోసం ఆదోని అభివృద్ధి కోసం ఎందుకు మాట్లాడలేకపోతున్నారు ఆదోని జిల్లా అయితే ఆదోని పశ్చిమ ప్రాంత ప్రజలు బాగుపడతారని బాధ అయినా ఉండాలి లేకపోతే ఈర్ష అయినా ఉండాలి లేకపోతే తమ వెక్తిగత వ్యాపారాలకు నష్టం అవుతుందని భావించి ఉండాలి టీజీ కుటుంబం తీరు ఎలా ఉందంటే అమ్మ పాలు తాగి రొమ్మునుతన్ని నట్లుగఉంది ఎందుకు ఈ మాట అంటున్నామంటే ఆదోని మట్టిలో పుట్టిన టీజీ కుటుంబం వారు పుట్టిన ప్రాంతంలో ఆదోని జిల్లా కోరుతూ గత166 రోజులుగ ఉద్యమాలు రిలే నిరాహార దీక్షలు జరుగుతూఉంటే పరిశీలనకు వచ్చిన కమిటీ ని మౌర్యన్ హోటల్లో పెట్టి అక్కడి నుండి తిరిగి పంపించి వారిని ప్రజల దగ్గర కలవనియకుండా వారిని దాచిపెట్టి కలెక్టర్ ద్వారా వాయిదా పడినట్లుగా చెప్పించి ప్రజలను వంచించి ఆదోని గడ్డకు ద్రోహం చేశారని భావిస్తున్నాం పాలక ప్రతిపక్ష నాయకులారా టీజీ కుటుంబాన్ని నమ్ముకొని మీరందరూ పరిశీలనకు వచ్చిన కమిటీని ఆదోని ప్రాంతానికి రాకుండా చేయడానికి ఆ కుటుంబానికి వత్తాసు పలికారుకదా రాబోయే రోజుల్లో ఆదోని పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాల ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్తారని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (జేపీసీ) ద్వారా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో, జేపీసీ నాయకులు దాసరి గోవిందరాజులు, దాసరి నరేష్ కుమార్, పూజా తేనె దండు అయ్యలప్ప, ఐ ఎఫ్ టి యు కుమార్, పివిఎస్ వీరేష్, మాదాసు జగన్, ఉసేనప్ప, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన పనులు సమగ్రంగా పూర్తి చేయాలి

**హౌస్ లిస్టింగ్‌కు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలి.**

**సంక్షేమ పథకాలపై అపోహలు తొలగించాలి - ప్రజల్లో అవగాహన పెంచాలి.**

**3,200 పైగా ఎన్యుమరేటర్లతో జిల్లాలో విస్తృత సర్వే ప్రారంభం.**

**ప్రతి ఇంటిని కవర్ చేయాలి - ఎలాంటి ప్రాంతం మిస్ కాకూడదు.**

**సెల్ఫ్ ఎన్యుమరేషన్ డేటాను ఖచ్చితంగా ధృవీకరించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో జరగబోయే హౌస్ లిస్టింగ్ మరియు జనగణన ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహించే హౌస్ లిస్టింగ్ కార్యక్రమానికి సంబంధించి అన్ని అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. జనగణన నిర్వహణ వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయనే అపోహలు ప్రజల్లో కలగకుండా స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనలు లేకుండా జనగణనలో పాల్గొనేలా విశ్వాసాన్ని కల్పించడం అత్యంత కీలకమని అన్నారు. ఇక సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని ఉపయోగించిన వ్యక్తులు తమ వివరాలను నమోదు చేసిన ఐడీలను సంబంధిత ఎన్యుమరేటర్లకు తప్పనిసరిగా అందజేయేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 30 మండలాలు, 6 మున్సిపాలిటీలు ఉండగా, మండల స్థాయిలో తహసీల్దార్లు, మున్సిపాలిటీల్లో కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 3,215 మంది ఎన్యుమరేటర్లు, 560 మంది సూపర్వైజర్లు, 84 మంది ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొంటున్నారని తెలిపారు. మే 1 నుంచి 30 వరకు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను సేకరించి అప్‌డేట్ చేయాలని సూచించారు. మండల, ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే 18550 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించి ఫోటోలు, నివేదికలను సమయానికి పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చార్జ్ ఆఫీసర్లకు విస్తృత మార్గదర్శకాలు జారీ చేస్తూ, ఎన్యుమరేటర్, సూపర్వైజర్ కిట్లను సరైన సిబ్బందికి మాత్రమే పంపిణీ చేయాలని, ప్రతి కిట్‌కు సంబంధించిన రికార్డులను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా నమోదైన డేటాను పూర్తిగా ధృవీకరించి, డూప్లికేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామం, వార్డు పూర్తిగా కవర్ అయ్యేలా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌ను సమర్థవంతంగా విభజించాలని, ఏ ప్రాంతం మిస్ కాకుండా, ఓవర్‌ల్యాప్ లేకుండా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రోజువారీ ప్రగతిని సిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ స్థాయిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, చార్జ్ ఆఫీసర్లు స్వయంగా ర్యాండమ్ తనిఖీలు నిర్వహించాలని, ప్రతి భవనం, గృహ సంఖ్యలు సరిగ్గా నమోదు అయ్యాయో లేదో పరిశీలించాలని అన్నారు. ఏదైనా సిబ్బంది పనిని కొనసాగించలేని పరిస్థితిలో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, 24 గంటల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, స్లమ్ ప్రాంతాలు, వలస కార్మికులు, హోంలెస్, దివ్యాంగుల వంటి వల్నరబుల్ వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి, దూర ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పూర్తి కవరేజ్ సాధించాలని, స్థానికులతో సమన్వయం పెంచాలని అన్నారు. ప్రస్తుత ఉష్ణోగ్రత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో ఫీల్డ్ పనులు నిర్వహించాలని సూచించారు. జనగణన వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నిలిచిపోవని ప్రజల్లో నమ్మకం కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని, గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డిఆర్ఓ రాము నాయక్ సంబంధిత జనగణన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జలహారతి - జలధార పనులను వేగవంతం చేయాలి

**1834 పనుల్లో 671 మాత్రమే గ్రౌండ్‌డ మిగిలిన వాటిపై త్వరిత చర్యలు. కొత్త పనులను వెంటనే గుర్తించి లాగిన్‌లో నమోదు చేయాలి. మే 2న హనుమంతునిగుండంలో జలధార - జలహారతి కార్యక్రమం. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలో 'జలహారతి–జలధార' కార్యక్రమం అమలు వేగాన్ని పెంచుతూ, ప్రతి పనిని నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు 'జలహారతి –జలధార' కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని 489 గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు 335 గ్రామాల్లో వాటర్ కన్జర్వేషన్ నిర్మాణాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనిఖీ చేసారని మిగిలిన 154 గ్రామ పంచాయతీలలో ఉన్న అన్ని నిర్మాణాల తనిఖీలను శుక్రవారం ఉదయం 6 గంటలలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. 'జలధార' కార్యక్రమం కింద మొత్తం 1834 పనులు మంజూరు కాగా, వాటిలో ఇప్పటివరకు 671 పనులు మాత్రమే గ్రౌండ్ అయినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇంకా ప్రారంభం కాని 1163 పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి వేగవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణతో లక్ష్యాలను సాధించాలని సూచించారు. అదేవిధంగా, గ్రామాల్లో అవసరమైన కొత్త పనులను గుర్తించి వెంటనే కలెక్టర్ లాగిన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా పనులను చేపట్టి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే 2వ తేదీన కొలిమిగుండ్ల మండలంలోని హనుమంతునిగుండం వద్ద 'జలధారజలహారతి' ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు హాజరవుతారని, అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు అవసరమైన అన్ని పనులను ముందుగానే సిద్ధం చేసి, కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో నీటి సంరక్షణకు ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# మండల కన్వీనర్ కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 30 ) :--**



బేతంచెర్ల మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి కుమారుడు మధుమోహన్ రెడ్డి తో బేతంచెర్ల పట్టణానికి చెందిన బొబ్బల సుధాకర్ రెడ్డి కుమార్తె మధు చంద్రిక వీరి వివాహం బేతంచెర్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపము లో జరిగినది ఈ వివాహానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గనతోపాటు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, డోన్ మండల నాయకులు శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, మెట్టు పల్లె వెంకటేశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, జడ్పిటిసి రాజకుమార్,సోమేశ్ యాదవ్, బేతంచెర్ల మండలంలోని సర్పంచులు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# పోరుమామిళ్లలో విద్యా విజయం 591 మార్కులతో నాగ చైతన్య రెడ్డి మండల టాపర్, శ్రీ వెంగమాంబ స్కూల్ ఘన విజయం

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 30: (పల్లె వెలుగు)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకటించిన 2026 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పోరుమామిళ్ల మండలానికి చెందిన శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో భాగంగా, విద్యార్థి మందిరెడ్డి నాగ చైతన్య రెడ్డి 600లో 591 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చాడు. అలాగే ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులు: ఎా. షమీర 589 మార్కులు. హర్షవర్ధన్ 586 మార్కులు రాజ పూజిత 584 మార్కులు చీ. అనూష 581 మార్కులు. అమీద్ భాష 580 మార్కులు. ఇకపోతే, పాఠశాల నుంచి 550 పైగా మార్కులు సాధించిన 20 మంది, 500 పైగా మార్కులు సాధించిన 23 మంది విద్యార్థులు ఉండడం విశేషం. ఈ విజయానికి మరింత ప్రత్యేకత ఏమిటంటే, ఈ విద్యార్థులందరూ సాధారణ కుటుంబాల నుంచి రావడం. నాగ చైతన్య రెడ్డి తండ్రి ఒక షాపులో గుమాస్తా. షమీర తండ్రి కూరగాయల వ్యాపారి హర్షవర్ధన్ తండ్రి నిర్వాహకుడు అనూష తండ్రి రైతు అమీద్ భాష తండ్రి వెల్డర్ ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గుర్రం పుల్లప నాయుడు, ప్రిన్సిపాల్ గుర్రం దిలీప్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ నాగ లింగేశ్వర రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించవచ్చని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని తెలిపారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ






**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఏప్రిల్ 30 )**

బేతంచర్ల పట్టణ సమీపంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో ని విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అబిదా బేగం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ... అమృత 549 /600, అనూష 540/600, మధులత 508/600, సౌమ్య రాణి 502/600 మార్కులు సాధించారని మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# గడివేముల కేజీబీవీ పదవ తరగతి పరీక్షలలో మెరిసిన ఆణిముత్యాలు

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**




నంద్యాల జిల్లా గడివేముల మండలం లొ ఉన్న కేజీబీవీ పాఠశాలలో ఎంపీసీ గ్రూప్ చదువుతున్న బాలికలు సుమారుగా మొత్తం –40 విద్యార్థులు పరీక్ష రాయగా ఇందులో దాదాపు ఉత్తీర్ణత – 38 ఉత్తీర్ణత సాధించారు, అనుత్తీర్ణత – 02 ఇద్దరు బాలికలు ఫెయిల్ అయ్యారు, ఉత్తీర్ణత శాతం – 95% అత్యధిక మార్కులు –బి. ఐశ్వర్య –555 ఎస్,మహోన్నత – 552 500 పైన సాధించినవారు – 7, సాధించిన ఈ బాలికలకు పాఠశాల యాజమాన్యం ఎంతో కృషి చేసినందుకు ప్రత్యేక బృందానికి ప్రిన్సిపాల్ రుబినా ఆఫ్రిన్ మేడం గారికి స్కూల్ అధ్యాపక బృందానికి తల్లిదండ్రులు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన మహమ్మద్ జువేరియా

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఏప్రిల్ 30 )**



బేతంచెర్ల ఎంపీడీఓ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో ఫజల్ రహమాన్, బేతంచర్ల మెడికల్ ఆఫీసర్ తస్లీమా కుమార్తె మహమ్మద్ జువేరియా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు ఎంపీడీవో గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 591/600 మార్కులు వచ్చాయని అందుకుగాను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది , తల్లిదండ్రులు ఆమెకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా ఆమె కలెక్టర్ ఉద్యోగం సాధించడమే ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘనంగా సత్కారం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం.**



**ఆదోని (పల్లె వెలుగు) :**

పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.కర్నూలు డిటిసి ఎస్సై జి. మల్లికార్జున, ఆదోని పిసిఆర్ ఎస్సై కె.పి. ప్రహల్లాద, కర్నూలు ఒన్ టౌన్ పియస్ హెడ్ కానిస్టేబుల్ బి. రంగడు గురువారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ ను శాలువ, పూలమాలతో కర్నూలు ఎస్పీ సత్కరించి, జ్ణాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, ఆర్ ఐలు నారాయణ, జావేద్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గంలో జనసేనకు టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య

**బద్వేల్ ఏప్రిల్ 30 (పల్లె వెలుగు)**




వైయస్సార్ కడప జిల్లా, బద్వేల్ నియోజకవర్గం: పోరుమామిళ్ల మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య ప్రస్తుత రాజకీయ పరిణామాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో జనసేన కార్యకర్తలపై కొన్ని వ్యాఖ్యలు రావడం సరికాదని, జనసేన శక్తిని తక్కువగా అంచనా వేయకూడదని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, 2009లో ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటైన సమయంలోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందిందని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వ్ సీటుగా వెంకటేశ్వర్లుకు టికెట్ కేటాయించారని, అయితే ప్రచారం చేయకపోయినప్పటికీ సుమారు 20 వేల ఓట్లు సాధించడం పార్టీకి ఉన్న బలాన్ని చూపించిందన్నారు. తదుపరి కాలంలో 2014లో జనసేన పార్టీ స్థాపన అనంతరం, పార్టీ బీజేపీ–టిడిపి కూటమికి మద్దతు ప్రకటించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. జనసేన పార్టీ క్రమంగా ప్రజల్లో బలాన్ని పెంచుకుంటూ వస్తోందని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలో 2004 నుంచి ఇప్పటివరకు పెద్దగా అభివృద్ధి జరగలేదని లక్ష్మయ్య విమర్శించారు. రెండు ప్రధాన వర్గాలు బలంగా ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి కోసం జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోందని చెప్పారు. రాబోయే 2029 ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో జనసేన పార్టీకి టికెట్ కేటాయించాలని ప్రజలు కోరుకుంటున్నారని, వారి అభిప్రాయాలను గౌరవించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చివరగా "జైహింద్, జై జనసేన, జై భీమ్" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు









**నాణ్యతలేని విత్తనాలు విక్రయించే దుకాణాలపై వ్యవసాయ అధికారులు. 20 లక్షలు విలువ చేసే పత్తి విత్తనాలు విగ్రహాలు నిలిపివేసి న అధికారులు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు కమిషనర్ అండ్ డైరెక్టర్, గుంటూరు వారి ఆదేశాల మేరకు ఆదోని పట్టణంలోని అజాత అగ్రిటెక్ సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ మరియు పలు ఎరువుల దుకాణాలను కమిషనర్ కార్యాలయ సహాయ వ్యవసాయ సంచాలకులు డి. ప్రవీణ్ కుమార్, వ్యవసాయ అధికారి జి. మోహన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా పత్తి విత్తనాలపై నిర్వహించిన హెచ్.టి (హెచ్టి) పరీక్షలో పాజిటివ్ ఫలితాలు రావడంతో, సంబంధిత దుకాణాలలో అమ్మకాలు నిలిపివేయడం జరిగింది. ఇందులో భువనేశ్వరి సీడ్ సెంటర్ వద్ద రూ. 14,16,372, తిరుమల ఆగ్రో ఎంటర్ప్రైజెస్ వద్ద రూ. 5,52,313, రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ వద్ద రూ. 64,160 మొత్తం రూ. 20,32,845 విలువ గల పత్తి విత్తనాల విక్రయాలను నిలిపివేసి, తదుపరి చర్యల కోసం శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి. బాలవర్ధి రాజు, మండల వ్యవసాయ అధికారి బి.వి.జి. సుధాకర్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు





**ట్రాఫిక్ పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ శాఖలు సహకరించాలి**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. గురువారం స్థానిక వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం బస్‌స్టాప్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సక్రమమైన బస్‌స్టాప్ సౌకర్యాలు కల్పించేందుకు రవాణా శాఖ అధికారులు సహకారం అందించాలని కోరారు.అలాగే రెడ్ జోన్‌లలో వీధి వ్యాపారుల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని తెలిపారు. రహదారులపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రెడ్ జోన్‌లలో కఠిన చర్యలు తీసుకుని ట్రాఫిక్ సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు పట్టణ ప్రణాళిక, మెప్మా అధికారులకు ట్రాఫిక్ పోలీసులు సహకారం అందించాలని కోరారు. అదే సిగ్నల్ పాయింట్స్‌ల వద్ద ట్రాఫిక్ బట్టి మార్పుచేర్పులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులు తమ పూర్తి సహకారం అందించి నగరపాలక సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కమిషనర్ కోరారు. ప్రజల సౌకర్యం, నగర సౌందర్యం, రోడ్డు భద్రత కోసం అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్‌ఈ రమణమూర్తి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హరి, ఇంచార్జి సిటీ ప్లానర్ వై. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రధాన ధ్యేయం -కమిషనర్ చల్లా ఓబులేసు





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

నగర పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుధ్య సిబ్బంది పనిచేయాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు, వాహనాల డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి వార్డుకు ఒక వాహనం కేటాయించడం జరుగుతుందని, పూడికతీత వ్యర్థాలను 24 గంటల్లో తొలగించాలని ఆదేశించారు. అనంతరం అక్కడ శుభ్రం చేయాలని, కంపాక్టర్, ఆటో, ట్రాక్టర్ల వాహనాలకు అనువుగా ర్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈ పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పది ఫెయిల్ అయ్యామని తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి


**మాన్వి దేవేంద్రప్ప -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్.**

**ఆదోని (పల్లె వెలుగు):**



రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఉదయం 10వ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలఅయ్యాయి విజయాలు, అపజయాలు అనేవి మానవ జీవితంలో సహజం. ఫెయిల్ అయిన విద్యార్థులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప సూచించారు పది పాసైన, ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులపట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించి వారిని ఓదార్చాలని తెలిపారు. పది తప్పుపోతే వెంటనే సప్లమెంటరి ఉందన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థుల మనసు నొప్పించే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరూ కూడా మాట్లాడవద్దన్నారు. అపజయం వెనుక విజయం దాగుంటుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందరూ తెలుసుకోవాలని సూచించారు.ఫెయిల్ అయిన విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతుంటే వారికి ధైర్యం చెప్పి ఓదార్చాలన్నారు. జీవితం అమూల్యమైనదని ఎవరూ కూడా చేజేతులారా పాడు చేసుకోవద్దని ఈసారి కాకపోతే వచ్చే ఏడాది విజయం సాధించవచ్చని గుర్తు చేశారు.

# గడివేముల మండలంలో ప్రభుత్వ , ప్రవేటు పాఠశాలలో ప్రతిభ కనబరిచిన బాలికలు







**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ప్రభుత్వ , ప్రవేటు పాఠశాలలో పాఠశాలలో గురువారం వెలబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఫోటో పోటీగా విద్యార్థులు అత్యధిక మార్పు సాధించడం హర్షించదగ్గ విషయం. మండలంలో దాదాపు 9 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన పాఠశాల వారీగా గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఇందులో 37 మంది పాసయ్యారు . గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 45 మంది గాను 26 విద్యార్థులు విజయం సాధించారు, కేజీబీవీ 40 మంది బాలికలకు ఇక్కడ కేవలం ఎంపీసీ గ్రూపు మాత్రమే గాను 38 మంది నిజం సాధించారు,ఏపీ మోడల్ స్కూల్ 73 విద్యార్థులు పరీక్షల కు హాజరు కాగా 62 మంది పాసయ్యారు, కరిమద్దల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 30 మంది గాను 14 మంది, గడిగరేవుల 42 మంది విద్యార్థులకు గాను 31 మంది, శ్రీ రాజరాజేశ్వరి 89 మంది విద్యార్థులు గాను 82 మంది, సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 36 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 36 మంది ఉత్తరత సాధించారు మండలంలో 100% సాధించిన స్కూల్, అదేవిధంగా దుర్వేసి గ్రామంలో హెల్త్ ఆఫ్ గాడ్ న్యూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఇందులో విద్యార్థులు 22 మంది గాను 22 మంది పాసయ్యారు, ఇందులో 590/600, మార్కులు సాధించి మండల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో దీటుగా నిలిచిన ఈ స్కూలును చెప్పవచ్చు, మొత్తం మీద గడివేముల మండలంలొ 446 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 348 మంది పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మండలము దాదాపు 84.59%గా విద్యార్థులు ప్రతిభ కనపరచడం జరిగింది.

# కర్నూలు చెన్నమ్మ సర్కిల్ దగ్గర రోడ్డు ప్రమాదం ఇద్దరికి గాయాలు





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఎమ్మె ల్సీ దారులు ఇద్దరు తండ్రి మరి యు కొడుకు వీళ్ల తమ ట్రాక్టర్ 21 -8763 నందు పొగాకులొ డును తీసుకొని ఓర్వకల్ నుండి అల్లంపూర్ కు వెళ్లడానికి గాను బయలుదేరి వెళుతుండగా ఎన్ హెచ్ 44 రోడ్డులోని బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డులో చెన్నమ్మ సర్కిల్ నకు కొద్ది దూరంలో హైవే రోడ్డు మీద 30/04/26 వ తేదీన సుమారుగా 12:40లకు వీరి ట్రాక్టర్కు వెనకాల నుండి హనుమాన్ ట్రాన్స్పోర్ట్ వారికి చెందిన బస్సు నెంబర్ 27-6855 గలది రాయదుర్గం టౌన్ నుండి హైదరా బాదుకు వెళుతూ గుద్దగా ట్రాక్టర్ బోల్తా పడినదని, అంతట డ్రైవింగ్ చేస్తున్న అబీబుల్లాకు ఎడమ వైపు నుదుటి పైభాగాన స్వల్ప రక్త గా యం మరియు ఇతని తండ్రి ఖాజా మోహితున్కు తలకు వెనుక భాగా న బలమైన రక్త గాయం కలిగి నద ని, వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి 108 అంబులె న్స్ నందు కర్నూలు జి జి హెచ్ నకు వెళ్లి అక్కడ చికిత్స పొంది మరలా మెరుగైన చికిత్స నిమిత్తం కిమ్స్ హాస్పిటల్ కి



వెళ్లినారని ప్ర స్తుతం కిమ్స్ హాస్పిటల్ నందు డాక్టర్లచే చికిత్స

# పదవి వీరమణ పొందిన పోలీసు లను సన్మానించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు డిటిసి ఎస్పై జి.మల్లికార్జున ఆదోని పిసిఆర్ ఎస్పై కె.పి.ప్రహల్లాద, కర్నూ లు ఒన్ టౌన్ పియస్ హెడ్ కాని స్టేబుల్ బి.రంగడు గురువారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్సైలు, హెడ్ కానిస్టే బుల్ ను శాలువ, పూలమాలతో కర్నూలు ఎస్పీ సత్కరించి, జ్ఞాపిక ను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీ రమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏ ఆర్ అడిష నల్ ఎస్పీ కృష్ణమోహన్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, ఆర్ ఐలు నారాయణ , జావేద్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీర మణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహానందిలో అభివృద్ధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో అభివృద్ధి పనులను కేంద్ర బృందం ప్రతినిధులు పరిశీలించారు. గురువారం పాండిచ్చేరికి చెందిన ఇంటాక్ సంస్థ ప్రతినిధి కే.అకుల్ తన బృందంతో కలిసి పరిశీలించారు. కేంద్రం నియమించిన ప్రత్యేక కమిటీ పురాతన రూపురేఖలు ఎక్కడా తొలగి పోకుండా ఉండేందుకు, భక్తులకు వసతులు కల్పించడానికి డార్మెట్రీల నిర్మాణం, పార్కింగ్, పార్కుల ఏర్పాటు, రహదారులు, రింగ్ రోడ్లు,ఆదాయ వ్యయాలను పరిశీలించారు. ఆలయాల అభ్యున్నతిలో పాలు పంచుకోవడానికి ఈ సంస్థ కృషిచేస్తోంది. ఇందులోనే భాగంగానే క్షేత్రంలో పరిశీలించారు. ముందుగా మహానంది క్షేత్రం వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధు, పర్యవేక్షకులు నీలకంఠేశ్వరరాజు, సుబ్బారెడ్డి, ఏఈఈ శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## పది ఫలితాలలో మోడల్ స్కూల్ బాలికల దే పై చేయి





**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఏప్రిల్ 30 )**

బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు మంచి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ టీ.మరియా దాస్ గురువారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ... జి.సుచిత్ర 562 మార్కులు,కే.నికిత వర్ష 557 మార్కులు, బి.మధులత 556 మార్కులతో పాఠశాల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారని ఆయన తెలియజేశారు.మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# వీఆర్వో సేవలు మరువలేనివి

**మహానంది, పల్లె వెలుగు**



వీఆర్వో చలమయ్య సేవలు మరువలేనివి అని మహానంది విశ్రాంత తహసిల్దార్ జానార్దన్ శెట్టి,బనగానపల్లె తహసిల్దార్ నారాయణరెడ్డి లు పేర్కొన్నారు. గురువారం మహానంది వీఆర్వో గా పని చేస్తూ చలమయ్య పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా చలమయ్యను మండల రెవెన్యూ అధికారులు ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ...ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పదవీ విరమణ పొందే రోజు వరకు ఆ ఉద్యోగి చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఈ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్ సురేంద్రనాథ్ రెడ్డి, గ్రామాల వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి జయంతి




**మంత్రాలయం పల్లె వెలుగు ఏప్రిల్ 30**

మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు /పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు వై. సీతారామిరెడ్డి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వీరికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు.

# గార్బేజ్ పాయింట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి








**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**
**తాగునీటిలో నాణ్యత ప్రమాణాల పరీక్ష తప్పనిసరి**
**ఇంజనీరింగ్ అధికారులు ప్రజా అభ్యంతరాలు పట్టించుకోవాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం ఆయన వెంకటరమణ కాలనీలోని పలు వీధులు, అమీర్ హైదర్ నగర్, సంకల్ బాగ్, ప్రకాష్ నగర్, ధర్మపేట, నర్సింగరావు పేట తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులపై ముమ్మరంగా తనిఖీలు చేశారు. గార్బేజ్ పాయింట్లు లేకుండా నగరాన్ని తీర్చిదిద్దేందుకు వాటి వద్ద నిఘా ఉంచాలన్నారు. పరిసరాల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నగరపాలక సంస్థ ఇటీవల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా చెత్త వేస్తున్న వారిని గుర్తించాలన్నారు. కార్మికులు విధుల్లో సమయం వృథా చేయకుండా స్వచ్ఛత పనులు, ఇంటింటి చెత్త సేకరణ, రహదారులపై వ్యర్థాల తొలగింపు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. అదేవిధంగా వన్ టౌన్ ప్రాంతంలో నీటి నాణ్యతలను కమిషనర్ పరిశీలించారు. నీటి సరఫరాపై ఆరా తీశారు. ప్రతి సచివాలయ పరిధిలో సంబంధిత అమినిటీస్ కార్యదర్శి, తాగునీటి సరఫరా విభాగ సిబ్బంది సంయుక్తంగా 100 ఇళ్లకి వెళ్లి ఇంటి వద్ద తప్పనిసరిగా ప్రతిరోజు తాగునీటి నాణ్యత ప్రమాణాలపై పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులపై కమిషనర్ అసహనం వెంకటరమణ కాలనీలోని ప్రేమనగర్ వద్ద ఓ అపార్ట్మెంట్ ప్రవేశ మార్గం కంటే ఎక్కువ ఎత్తులో ఇటీవల సీసీ రహదారి ఏర్పాటు చేయడంపై స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాన్ని గురువారం పరిశీలించిన కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యంతరాలు, సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికల రూపకల్పనలో సమర్థత చూపాలని హితవు పలికారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో పరిసరాల ప్రజల అభ్యంతరాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాల్సిందేనని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మునిస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యకు గురైన వడ్డే మనోజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఈ నెల 23వ తేదీన దారుణ హత్యకు గురైన వడ్డే మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మీదివేముల ప్రభాకర్ రెడ్డి, ఉయ్యాలవాడ గ్రామ నాయకులు బొమ్మన రామిరెడ్డి , నాగేశ్వరరెడ్డి , పల్లె మధుమోహన్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు మాదన్న , నాగరాజు , ఎం శివశంకర్ రెడ్డి వెంకటరాముడు , గాజుల లక్ష్మీనారాయణ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30**

ఎమ్మిగనూరు పట్టణంలోని బాబు ఫంక్షన్ హాల్ నందు, నందవరం మండలం కేంద్రానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడిగ యల్లాగౌడ్ కుమారుడి వివాహం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించడం జరిగింది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక మరియు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధూవరుల దాంపత్య జీవితం అన్యోన్యంగా, సిరిసంపదలతో, సుఖసంతోషాలతో నిండినదిగా ఉండాలని, పరస్పర సహకారంతో ఆదర్శవంతమైన కుటుంబ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్ ,పార్టీ సీనియర్ నాయకులు కెఆర్ రామకోటేశ్వర్ రెడ్డి బీసీ సెల్



రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి నజీర్ అహ్మద్ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి , నందవరం మండలం ఉపాధ్యక్షులు మాచాపురం కోటేశ్వరరావు పూలచింత సురేష్ గౌడ్ రమేష్ గౌడ్ , దతప్ప గౌడ్ చాంద్ తాత , మీసాల సంపత్ , చుక్క లక్ష్మన్న బోయ రామాంజనేయులు , బోయ వీరేష్ , బోయ నాగన్న , మాల పంపయ్య , ఎస్సీ కాలనీ, పైగిరి, కిందకేరి పెద్దలు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు



దొరబాబు నాయుడు ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధుబాబు , 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మిగనూరు పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు లతా రెడ్డి , పట్టణ కార్యదర్శి గురువ మా భాష , మండల కార్యదర్శి తిమ్మాపురం బజారి , బనవాసి ఫారం మాజీ బూత్ కమిటీ కన్వీనర్ రాజ్ కుమార్ , తిమ్మాపురం గ్రామ మాజీ విద్యా కమిటీ చైర్మన్ డా. వీరాంజనేయులు , 8వ వార్డు నాయకులు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# కోసిగిలో గర్ల్స్ హైస్కూల్లో టాపర్లు







**పల్లె వెలుగు కోసిగి రిపోర్టర్**

2025-2026ఈ విద్య సంవత్సరం లోజరిగిన ా ా జ పరీక్షల నందు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు వి నవ్యశ్రీ 570 మార్కులు 2 సి దీక్షిత 561 మార్కులు 3 వీ కీర్తి 553మార్క్స్4 జ నందిని 550జీ అశ్వినీ 543మార్క్స్ వీరితోపాటు మరో నలుగురు కు500మార్క్స్ రావడం జరిగింది పాఠశాల యందు మా పాఠశాల విద్యార్థిని నవ్య శ్రీ కు శ్రీ బాలయ్య వీ శ్రీనివాసులు-2 వేయి రూపాయలు బహుమతి ఇచ్చి అభినందించడం జరిగింది పాఠశాల యందు 149 విద్యార్థులకు 98 మంది విద్యార్థినిలు పాస్ కావడం జరిగింది స్కూలు యొక్క పర్సంటేజ్ 66.44

# పదవ తరగతి ఫలితాల్లో కడివెళ్ల ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30**

విడుదలైన పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు మండలంలో కడివెల్ల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టి.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రథమ స్థానంలో జి.సహృది 580/600 మార్కులు హాల్టికెట్ నెంబర్:2621119017 ద్వితీయ స్థానంలో ఆర్. గురు భార్గవ్ 570/600 మార్కులు హాల్ టికెట్ నెంబర్:2621118869 తృతీయ స్థానంలో ఎస్. షరీఫా 555/600 మార్కులు హాల్ టికెట్ నెంబర్:2621120307 సాధించారు మరియు 500 పైబడిన మార్కులు 11 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ టి ఉషారాణి మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# ఏపీలో మండిపోతున్న ఎండలు -గూడూరులో రికార్డు ఉష్ణోగ్రతలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. నెల్లూరు జిల్లా గూడూరులో రికార్డు స్థాయిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం అక్కడ ఏకంగా 45.8 డిగ్రీ సెల్సియస్‌ల ఉష్ణోగ్రత నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సీజన్‌లో రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా 216 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## ప్రభుత్వ పాఠశాలలో ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు





**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 30**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నందవరం మండలం కనకవీడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 60 మంది పరీక్షకు హాజరు కాగా అందులో 33 మంది ఉత్తీర్ణత సాధించారు . విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 55%. ఈ ఫలితాలలో కురువ శిరీషమ్మ 532 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారు. రెండవ స్థానంలో ఈడిగ గీతాంజలి 505 మార్కులు , మూడవ స్థానంలో ఈడిగ వీరేంద్ర 501 మార్కులు సాధించడం జరిగింది. 19 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించారు గతంతో పోలిస్తే ఉత్తీర్ణశాతం పెరగడంతో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందాన్ని మరియు పిల్లల పిల్లలను వారి తల్లిదండ్రులను అభినందించడం జరిగింది ప్రణాళిక భాగంగా విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను మరియు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## మే 4న కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సదస్సు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30**

మే 4న ఉదయం 10 గంటలకు ఎమ్మిగనూరు పట్టణంలో రాజేశ్వరి హోటల్ ఫంక్షన్ హాల్ నందు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సదస్సు ను నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం తెలిపారు. ఆయన గురువారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు మతం మారిన కులం ముద్ర పోవడం లేదని మతం మారే మత స్వేచ్ఛ దళితులకు లేకపోవడం విచారకరమన్నారు. గౌరవ సుప్రీంకోర్టు మార్చి 24న క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తలుగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి తో పాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఏఐసీసీ, దరసం, బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు వక్తలుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సదస్సుకు దళిత క్రైస్తవులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి యువజన మహిళా సంఘాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు సప్పోగు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# అంచెలంచెలుగా ఎదిగి సేవతో చిరస్థాయిగా నిలిచి పదవి విరమణ పొందిన మేనేజర్ చిన్నరాముడుకి ఘన సన్మానం





**పదేళ్లపాటు ఏకతాటిగా మేనేజర్‌గా పనిచేసిన ఏకైక అధికారి**

**సహోద్యోగులు, రిటైర్డ్ అధికారులు, ప్రజా సంఘాల నేతల శుభాకాంక్షల వెల్లువ**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో నిష్ఠగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన మేనేజర్ యన్. చిన్నరాముడుకి గురువారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ముఖ్య అతిథిగా హాజరై చిన్నరాముడు సేవలను కొనియాడి, శాలువాతో సత్కరించారు. జూనియర్ అసిస్టెంట్‌గా ప్రారంభమైన ఆయన ఉద్యోగ ప్రస్థానం మేనేజర్ హోదా వరకు చేరుకోవడం కేవలం పదోన్నతి కాదని, అది నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావానికి లభించిన గౌరవమని కమిషనర్ పేర్కొన్నారు. 1987 ఆగస్టు 26న జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన చిన్నరాముడు, 2003లో సీనియర్ అసిస్టెంట్‌గా, 2012లో సూపరింటెండెంట్‌గా, అదే సంవత్సరం మేనేజర్‌గా పదోన్నతి పొంది బాధ్యతలు నిర్వహించారు. తన సర్వీసులో వివిధ విభాగాల్లో చిత్తశుద్ధితో, మచ్చలేకుండా, వివాద రహితంగా విధులు నిర్వర్తించి, విశిష్ట సేవలందించి అనేకమంది కమిషనర్లచే ప్రశంసలు అందుకున్నారు. 38 సంవత్సరాల సేవా కాలంలో 10 మంది కమిషనర్ల వద్ద మేనేజర్‌గా విధులు నిర్వర్తించారు. కార్పొరేషన్ చరిత్రలో ముగ్గురే ఐఏఎస్ అధికారుల కమిషనర్‌లుగా రాగ, వారందరి దగ్గర చిన్న రాముడే పనిచేశారు. కమిషనర్‌గా రవీంద్రబాబు నగరానికి మూడు సార్లు కమిషనర్‌గా రాగ, మూడు సార్లు చిన్నరాముడే మేనేజర్‌గా పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. మేనేజర్‌గా మాత్రమే కాకుండా సెక్రటరీ, రెవెన్యూ ఆఫిసర్, అకౌంట్స్ ఆఫీసర్, పబ్లిక్ రిలేషన్స్ అసిస్టెంట్ వంటి పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఉత్తమ మేనేజర్‌గా రెండుసార్లు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మొత్తం సేవా కాలంలో ఎలాంటి ఆరోపణలు లేకుండా, ఈఎల్, మెడికల్ లీవులు సైతం వినియోగించకుండా విధులు నిర్వహించడం విశేషమని అధికారులు కొనియాడారు. తెలుగు భాషపై ప్రత్యేక మక్కువ కలిగిన చిన్నరాముడు సర్వీసులో చేరిన నాటి నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలను, దస్త్రాలను తెలుగులోనే నిర్వహిస్తూ తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేశారు. దీనికి గుర్తింపుగా గుంటూరులో జరిగిన సాంస్కృతిక వేదిక కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ చేతుల మీదుగా ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం, నగదు బహుమతి అందుకున్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ కూడా ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ చిన్నరాముడు సేవలు కార్యాలయానికి ఆదర్శమని, ఆయన సహనం, సరళత, పరిపాలనా నైపుణ్యం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగానికి ముగింపు మాత్రమే కానీ సేవాస్ఫూర్తికి కాదు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ పౌరసంఘాల నాయకులు, బంధుమిత్రులు పాల్గొని చిన్నరాముడు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. చిన్నరాముడు మాట్లాడుతూ.. తన సేవా ప్రయాణంలో సహకరించిన ప్రతి అధికారి, ప్రతి సహోద్యోగికి కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ తనకు ఉద్యోగ స్థలం మాత్రమే కాదు, ఒక కుటుంబమని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఎగ్జామినర్ సుబ్రమణ్యం, ఆర్వోలు ఇశ్రాయేలీయుల, స్వర్ణలత, వాజిద్, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్, బెంగళూరు నుండి వెళ్లే హజ్ యాత్రికులకు పకడ్బందీగా ఏర్పాట్లు

**అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై సచివాలయంలో సమీక్షలి**

**ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశం**

**అమరావతి . ఏప్రిల్ 30. పల్లె వెలుగు :**



హజ్-2026 యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన హజ్ యాత్రికులకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు, వసతులు కల్పించాలని రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మే 4 వ తేదీ నుండి హజ్ యాత్రకు హైదరాబాద్ , బెంగళూరు నుండి బయలుదేరే యాత్రికులకు ఏర్పాట్ల కల్పనపై అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం సచివాలయం లోని మూడవ బ్లాక్ లో సమావేశం మందిరంలో సమీక్ష జరిగింది. మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తో పాటు సంబంధిత పర్యవేక్షణ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఏపీ నుంచి ప్రస్తుత ఏడాది దాదాపు 2000 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇందులో ఏప్రిల్ 18, 19 తేదీలలో రెండు విడతలుగా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి 333 మంది యాత్రికులు తరలి వెళ్లిన విషయం ను మంత్రి గుర్తు చేశారు. మిగతా యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళేందుకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఎంచుకోవడం జరిగిందన్నారు. మే 4 నుంచి 21 తేదీల మధ్యలో దశలవారీగా హజ్ కు.. లిహైదరాబాద్ నుండి 1202 మంది యాత్రికులు, బెంగళూరు నుండి 447 మంది యాత్రికులు మే 4 వ తేదీ నుండి 21 తేదీ మధ్యలో దశలవారీగా హజ్ యాత్రకు బయలుదేరడం జరుగుతుందని, వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇతర రాష్ట్రాలలోని విమానాశ్రయాల ద్వారా హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగిన ఏర్పాట్లు, వసతి, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ కు మంత్రి ఫరూక్ సూచించారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లలో భాగంగా నోడల్ అధికారులను నియమించడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని సమీక్షలో నిర్ణయించారు. ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం, హజ్ కమిటీల సమన్వయం తో ముందుకు సాగాలని అధికార యంత్రాంగానికి మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. మంచి వసతి, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై ఆయా రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలతో సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలు పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని యాత్రికులు అందరూ తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ హజ్ యాత్రికులకు విజ్ఞప్తి చేశారు..

# ఛలో ఆకివీడు కు బీఎస్పీ పిలుపు





**బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగు మే 3వ తేదీన 'చలో ఆకివీడు'ను విజయవంతం చేయండి: కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ పిలుపు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్రవ్యాప్తంగా దళితుల హక్కుల సాధన కోసం మరియు ఆకవీడులోని సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లిబందెల గౌతమ్ కుమార్ గారిలి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన లిమే 3వ తేదీ "చలో ఆకివీడు"లి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఈరోజు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లికర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్,లిఅసెంబ్లీ అధ్యక్షులు కే మధుకర్, సిటీ కన్వీనర్ షేక్ సాదిక్ అలీ పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా మూడు డిమాండ్ల సాధన కోసం ఈ పోరాటం జరుగుతుందని తెలిపారు. లిప్రధాన డిమాండ్లు: లిగొంతాలమ్మ దేవాలయ పునర్నిర్మాణం:లి ఆకవీడు దళితవాడలో ఉన్న చారిత్రాత్మక గుంతెలమ్మ దేవాలయాన్ని తక్షణమే పునర్నిర్మాణం చేయాలి. లి లి1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు:లి దళితుల పట్ల వివక్షకు మూలంగా ఉన్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లి లిదళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా:లి దళిత క్రైస్తవులకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన ఎస్సీ రిజర్వేషన్ హక్కులను కల్పించాలి. "దళితుల ఆత్మగౌరవం మరియు హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మే 3న ఆకవీడులో జరిగే ఈ మహా ప్రదర్శనను విజయవంతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు సలీం భాషా గారు, సాల్మన్, కర్ణ , మధు, సాబీర్,ఏసేపు , సీను, కిరణ్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ డిపో కార్మికులకు స్టేట్ బ్యాంక్ తీపి కబురు


**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు**



ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ప్రీమియం రాయితీతో కూడిన ఆరోగ్య బీమా పథకాలను స్టేట్ బ్యాంకు ద్వారా అందిస్తున్నట్లు ఆ బ్యాంకు జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను కలిగి ఉండాలని అనుకోని అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు క్యాష్ లెస్ వైద్యాన్ని పొందవచ్చని మేనేజర్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ సుబ్రమణ్యం , సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో సత్తా చాటిన అహోబిలం విద్యార్థిని

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు**







ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామానికి చెందిన సల్ల చంద్రబాబు, శివమ్మ దంపతుల కుమార్తె అయిన ఎస్ మధుప్రియ గురువారం వెలువడిన ఎస్ఎస్ ఎస్సి ఫలితాలలో సత్తా చాటింది. మొత్తం 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా విదార్థిని మధు ప్రియ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. ఎంతో కష్ట పడి తమ పిల్లలను చదివిస్తే ప్రతి ఒక్కరూ ఎంతో రాణిస్తున్నారని తండ్రి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. అహోబిలం కు గర్వకారణంగా నిలిచిన మధుప్రియ ను గ్రామ పెద్దలతో పాటు, సీనియర్ టూరిస్ట్ గైడ్ (వీఐపీ) గూడూరు సంజీవ తదితరులు అభినందించారు.

# శివధర్ రెడ్డికి ఘన వీడ్కోలు

**కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ దిశానిర్దేశం**

**32 ఏళ్ల సేవలకు ప్రశంసలు**

**నక్సలిజం ఎదుర్కొన్న అనుభవం గుర్తింపు**

**కొత్త సవాళ్లపై పోలీస్ వ్యవస్థ దృష్టి**



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (శ్రీకర ఉదయం):**

డీజీపీగా పదవీ విరమణ చేసిన బి. శివధర్ రెడ్డికి నూతన డీజీపీ సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన 32 ఏళ్ల సుదీర్ఘ సేవలో చూపిన నిబద్ధత, నాయకత్వాన్ని కొనియాడారు. పోలీస్ శాఖలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజం తీవ్రంగా ఉన్న సమయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివధర్ రెడ్డి పాత్రను సీవీ ఆనంద్ గుర్తు చేశారు. అనేక ఆపరేషన్లను విజయవంతంగా అమలు చేసి, నక్సలైట్ల లొంగుబాటుకు దోహదపడినట్లు తెలిపారు. భారీగా ఆయుధాల స్వాధీనం, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన కృషి విశేషమని అన్నారు. పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సేవలో ఉన్న సిబ్బందికి తోడ్పాటు అందించే విధంగా తీసుకున్న చర్యలు శాఖకు బలాన్నిచ్చాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోలీస్ శాఖ ఎదుర్కొంటున్న సవాళ్లను సీవీ ఆనంద్ ప్రస్తావించారు.పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, మత్తు పదార్థాల నియంత్రణ, సైబర్ నేరాలు వంటి అంశాలు తీవ్రంగా పెరుగుతున్నాయని అన్నారు. నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీస్ వ్యవస్థ కూడా ఆధునిక విధానాలకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రేహౌండ్స్, సమాచార విభాగం, సైబర్ భద్రత విభాగాల పనితీరును మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.అధికారులు అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సీవీ ఆనంద్ పిలుపునిచ్చారు. టీమ్ వర్క్‌తో ముందుకు సాగితేనే పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయగలదని పేర్కొన్నారు.

# యువతకు నైపుణ్యాలు

**నిజామాబాద్, ఏప్రిల్ 30 (శ్రీకర ఉదయం):**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్‌లోని నిర్మాణ అకాడమీని సందర్శించారు. ఈ సందర్భంగా అకాడమీ కార్యకలాపాలు, శిక్షణా కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ రంగంలో అవసరమైన శిక్షణ అందించడం ద్వారా యువతకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. అకాడమీలో అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించి, యువతను ఉద్యోగాలకు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యువతకు సరైన మార్గదర్శకత్వం కల్పించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మొత్తానికి నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత భవిష్యత్తును బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఈ సందర్శన కొనసాగిందని తెలిపారు.

# కౌలు చేసుకునే ప్రతి రైతు కూడా క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్ సిసిఆర్సి

**గుర్తింపు సర్టిఫికెట్స్ తప్పనిసరి ఉండాలి**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 30**

ఎమ్మిగనూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో సిసిఆర్సికి సంబంధించిన రైతుల అవగాహన కార్యక్రమంలో నిర్వహించడమైనది ఈ అవగాహన సదస్సుకు వెంకటాపురంలోని గ్రామ రైతులు మరియు మండల వ్యవసాయ అధికారి శివశంకర్ గ్రామ రెవెన్యూ అధికారి బసవరాజు ఎంపీఈవో అనూష పాల్గొన్నారు రైతులకు అవగాహన కల్పించారు ఇందులో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే భూమిని కవర్ చేసుకునే ప్రతి రైతు కూడా సిసిఆర్సి కార్డు ఉంటే కాబోయే సీజన్లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ప్రభుత్వం నుండి సబ్సిడీతో ఇవ్వడానికి ఆస్కారం ఉంది, మరి ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ భూమి లేని రైతులకు కనీసం ఒక ఎకరా కౌలు చేస్తూ ఉంటే అటువంటి రైతులకు అన్నదాత సుఖీభవ కూడా వర్తించును, ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా వర్తిస్తాయి, అతివృష్టి, అనావృష్టి కూడా వస్తే వాటికి సంబంధించిన పంట నష్టపరిహారం కూడా రైతులకు ఇవ్వబడును, కావున భూమిని కౌలు చేసుకునే ప్రతి రైతుకు కూడా క్రాప్ కల్టివేషన్ కార్డు తీసుకొవాలి, ఈ కార్డు 11 నెలల వ్యవధి ఉంటుంది, ఓనర్ రైతుకు ఎటువంటి నష్టము ఉండదు, కావున కౌలు చేసుకునే ప్రతి రైతు కూడా విధిగా కార్డులు తీసుకోవాలని గ్రామ సభలో రైతులకు అవగాహన కల్పించడమయినది.

# స్టేట్ ర్యాంక్ సాధించిన నంద్యాల నారాయణ విద్యా సంస్థలు



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 (పల్లె వెలుగు ) :**



పదవ తరగతి పరిక్షా ఫలితాలలో మా నంద్యాల నారాయణ పాఠశాల విద్యార్తులు అద్భుత ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించిన మరియు గరిష్టంగా 597 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని పొందారు. అదే విధంగా 596, 595, 594,593, 592, 591, మార్కులు మరియు 590 పైన మార్కులు సాధించిన వారు 7 మంది ఉండడం గర్వించ దగ్గ విషయం. అదే విధంగా 580కి పైగా 20 మంది, 550 కి పైగా 57 మంది, 540 కి పైగా 67 మంది, 500 లకు పైగా 92 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. మొత్తం విద్యార్థులు సగటు మార్కులు 530 గా నమోదయ్యాయి. అదే విధంగా మొత్తం 116 మంది విద్యార్థులు పరిక్షకు హాజరు కాగా తెలుగులో 84 మంది, హిందీలో 59 మంది, ఇంగ్లీషులు 62 మంది, మాథ్స్ లో 15 మంది, సైన్స్ 52 మంది, సోషల్ లో 90 మంది, 90 మార్కులకు పైగా సాధించడం జరిగింది. మరియు 60% మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారు. ఈ ఫలితాలు మా పాఠశాలలోని నాణ్యమైన బోధన, ఉపాధ్యాయుల కృషి మరియు ఉపాధ్యాయులు, కృషి మరియు విద్యార్థుల కఠిన శ్రమకు నిదర్శనం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తల్లితండ్రులు అందరూ ఈ విజయానికి కారణమయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులను నంద్యాల నారాయణ విద్యా సంస్థల ఘా+వీ ప్రశాంత్ , చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రవీంద్ర, మరియు అంజనిదేవి అభినందించారు. మరియు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com